# నేడు టేకులపల్లిలో మంత్రుల పర్యటన

**టేకులపల్లి, మే12, ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్యలచే టేకులపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంగళవారం శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహిస్తారు. మధ్యాహ్నం రెండు గంటలకు బేతంపూడి దర్గా – మద్దిరాల తండా బీటీ రోడ్డు శంకుస్థాపన, రెండున్నర గంటలకు ముత్యాలం పాడు క్రాస్ రోడ్ నందు 33/11 కేవీ నూతన సబ్ స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. 3.30 గంటలకు కోయగూడెం ఓపెన్ కాస్ట్ మైన్ పరిశీలిస్తారని టేకులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం తెలిపారు.




జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం | 13 | మే | 2025 • పేజీలు : 4






# అభివృద్ధే మా మంత్రం

- తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వంలో ప్రజలే పాలకులు
- ప్రతిపక్షాలవి పసలేని విమర్శలు... ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి
- చెన్నాపురం గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుదాం
- అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తాం.. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

**అశ్వారావుపేట, మే 12, ప్రజాజ్యోతి:** (తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో ప్రజలే పాలకులని వారికి అభివృద్ధి, సంక్షేమ అందించడంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి, అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆది నారాయణ అన్నారు. సోమవారం మండలంలోని మొత్తం రూ. 2.38 కోట్ల అభివృద్ధి పనులను వారు ప్రారంభించారు. నియోజకవర్గ కేంద్రంలోని పేరాయిగూడెంలో రూ.1.31కోట్లతో 14 సీసీ రహదారులు, కావడిగుండ్ల గ్రామంలో 1.07కోట్లతో 8 సీసీ రహదారులను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే జారే దత్తత గ్రామమైన చెన్నాపురం గ్రామంలో గ్రామస్తులతో ఎంపీ రఘురామిరెడ్డితో కలిసి ఎమ్మెల్యే జారే సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురామిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ప్రజలకు అవసరమైన అభివృద్ధి, సంక్షేమాన్ని వారికి అందించడమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్రంలోని ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రతిపక్షాలు పసలేని విమర్శలు చేస్తూ ప్రజల్లో చులకన అవుతున్నాయని, ఇప్పటికైనా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాన్ని అభివృద్ధిని చూసి కళ్ళు తెరవాలన్నారు. ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలే అధినేతలని

మిగతా 2 లో...



# బహుముఖ నాయకత్వానికి.. ఆదర్శవంతుడు

### సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ కు ఐఐఐఈ పర్ఫార్మెన్స్ ఎక్స్లెన్స్ పురస్కారం

### షిల్లాంగ్ లో జాతీయ స్థాయి సీఈవోల సమావేశంలో ప్రదానం

**కొత్తగూడెం (సింగరేణి), మే 12, (ప్రజాజ్యోతి) :** బొగ్గు తవ్వకాలకే పరిమితమైన సింగరేణి సంస్థను బహుముఖంగా విస్తరించేందుకు ఆదర్శవంతమైన న్యాయకత్వం వహిస్తున్న సింగరేణి సిఎండి ఎన్. బలరాం ఐఆర్ఎస్ కు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్ (ఐఐఐఈ) ప్రతిష్టాత్మక పర్ఫార్మెన్స్ ఎక్స్ లెన్స్ పురస్కారాన్ని ప్రకటించింది. సంస్థను బహుముఖ విస్తరణ ప్రణాళికలతో ఉన్నతమైన స్థానానికి చేర్చేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న సంస్థ సీఎండీకి మేఘాలయ రాజధాని షిల్లాంగ్ లో ఆదివారం సాయంత్రం జరిగిన 25 వ జాతీయ స్థాయి ముఖ్య కార్యనిర్వహణ అధికారుల సమావేశంలో

మిగతా 2 లో...

# అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందేలా చర్యలు

- ఐటీడీఏ పీవో రాహుల్



**భద్రాచలం, మే 12 (ప్రజాజ్యోతి):** అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందేలా ఐటీడీఏ యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరం లో నిర్వహించిన గిరిజన దర్బార్ యూనిట్ ఆఫీసర్ల సమక్షంలో వివిధ మారుమూల ప్రాంత ఆదివాసీ గిరిజన గ్రామాల నుంచి వచ్చిన గిరిజనుల నుంచి ఆయన అర్జీలు స్వీకరించి తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి మిగిలిన వాటిని సంబంధిత అధికారులకు పంపి అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఎక్కువశాతం పోడుభూములు, వ్యక్తిగత సమస్యలు, ట్రైకార్ సబ్సిడీ రుణాలు, మత్స్యకార సొసైటీల అనుమతి, వ్యవసాయానికి కరెంటు, బోరు, మోటారు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాలు ఇప్పించడం కోసం, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకునేందుకు ఆర్థికసాయం

మిగతా 2 లో...

# గోల్డెన్ టెంపుల్ లో పాల్వంచ విద్యార్థినిల నృత్య ప్రదర్శన



**పాల్వంచ(రూరల్), మే 12, ప్రజాజ్యోతి :** తమిళనాడు రాష్ట్రంలోని శ్రీపురం (వెల్లూరు)లో గల గోల్డెన్ టెంపుల్ వారి నారాయినీ పీఠం సాంస్కృతిక వేదికపై పాల్వంచ సంతోషిని నాట్య నిలయం విద్యార్థినీలు చేసిన నృత్య ప్రదర్శన అలరిం చింది. డ్యాన్స్ టీచర్ రమాదేవి నేతృత్వంలో 15 మంది నృత్య కళాకారులు ప్రహర్షిత, ప్రత్యూష, యోషిత, ధాత్రి, యశశ్విత, వర్షిణి, తన్మయ, లోకాక్షిత, కీర్తన, జశ్విత, మాన్విత, మీనాక్షి, చైత్రిక డాన్స్ టీచర్ రమా దేవి, సమత ఐదు నృత్యాలను ప్రదర్శించారు. సాంస్కృతిక కమిటీ విద్యార్థులను ప్రశంసించారు. నాట్యాచార్య దంపతులను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. చిన్నారులకు స్వామివారి ప్రసాదం, ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యార్థులు కుటుంబ సభ్యులకు గోల్డెన్ టెంపుల్ లో ఉచిత దర్శనం, వసతి, భోజన ఏర్పాట్లు చేశారు. విద్యార్థుల ప్రదర్శన మంత్రముగ్ధులను చేసిందని ప్రశంసించారు.

## సాయి మందిరానికి లక్ష విరాళం



**భద్రాచలం టౌన్, మే 12, ప్రజాజ్యోతి :** భద్రాచలం పట్టణం లోని జూనియర్ కళాశాల సెంటర్ లోని సాయి బాబా మందిరానికి సోమవారం కీర్తిశేషులు బోడపాటి వెంకటేశ్వర రావు జ్ఞాపకార్థం వారి సోదరులు బోడపాటి వల్లభ రావు తన కుమార్తెతో కలిసి ఒక లక్ష రూపాయలను శాశ్వత అన్నదానానికి లక్ష రూపాయలు విరాళంగా అందించారు. ఉదయం బాబా మేలుకొలుపు హారతి అనంతరం దాత శాశ్వత అన్నదానానికి విరాళం సొమ్మును ఆలయ ప్రధాన కార్యదర్శి అబ్బినేని శ్రీనివాసరావు, కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావు లకు అందించారు. దాత ఇచ్చిన సొమ్మును ఫిక్స్ డిపాజిట్ లో వేసి దానిపై వ వడ్డీతో వారు కోరిన విధముగా సంవత్సరంలో ఒక్కరోజు అన్నదానం నిర్వహిస్తామని ప్రధాన కార్యదర్శి తెలిపారు. అనంతరం దాతను శాలువాతో సత్కరించి బాబా చిత్రపటం అందించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ఆకెళ్ళ శ్రీరామ్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బుద్ధం శరణం గచ్ఛామి

- సంఘం శరణం గచ్ఛామి
- సింగరేణి జిఎం కవిత నాయుడు





**లక్ష్మీదేవి పల్లి, మే 12, ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, లక్ష్మిదేవిపల్లి మండలము, కారుకొండ రామవరం లోనీ బౌద్ధ ఆరామాల దగ్గర బుద్ధుని జయంతి వేడుకలను బి ఎస్ ఐ జిల్లా అధ్యక్షురాలు కొచ్చర్ల కమలా రాణి ఘనంగా నిర్వహించారు. అనంతరం వందమందికి పైగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సింగరేణి జీఎం కవిత నాయుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ జిఎం శనగ వెంకటేశ్వర్లు , ఎస్సీ, ఎస్టీ యూనియన్ నాయకులు అంతోటి నాగేశ్వరరావు , సింగరేణి డాక్టర్ ఇన్నయ్య, సింగరేణి జీఎం మేకల కనకయ్య సింగరేణి జీఎం బత్తుల శ్రీనివాసరావు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తుంపురు శివ , సింగరేణి ఏజీఎం గోనె శ్రీకాంత్, సింగరేణి డీజీయం అజయ్, డీజీఎం, డాక్టర్ కైరో ప్రాక్టర్ సుగుణ రావు, తుడుం దెబ్బ నాయకులు కొమరం బుచ్చయ్య, మాదిగ జేఏసీ నాయకులు వేల్పుల భాస్కర్ తది తరులు పాల్గొని విజయవంతం చేశారు.

# అభివృద్ధే మా మంత్రం





(మొదటి పేజీ తరువాయి...)

వారి ఆలోచనలకు అనుగుణంగానే ప్రభుత్వం పని చేస్తుందన్నారు. చెన్నాపురం గ్రామాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుకుందామని, ప్రతి ఒక్కరూ విద్యపై దృష్టి పెట్టి చిన్నారులను పాఠశాలలకు పంపించడం ద్వారానే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. గిరిజనులు ఎక్కువగా అటవీ ప్రాంతంలో జీవిస్తున్నారని రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో యువత విద్యపరంగా ముందుకు రావాలన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ లో 100 మంది విద్యార్థులకు గ్రూప్ 1, గ్రూప్ 2 ఢిల్లీలో 7గురు విద్యార్థులకు ఐఏఎస్ కోచింగ్ ఇప్పిస్తున్నానన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో విద్యార్థుల భవిష్యత్తును కాంక్షించి ఉచితంగా గ్రూప్ వన్ కోచింగ్ సెంటర్ ను ప్రారంభిస్తామని విద్యార్థులు నిర్లక్ష్యం వహించకుండా భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. ఈ పర్యటనలో ఎంపీ రఘురామిరెడ్డి, ఎమ్మెల్యే జారే అటవీ ప్రాంతంలోని స్వయంభు శ్రీ గుబ్బల మంగమ్మ తల్లి ఆలయాన్ని దర్శించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, పిఆర్ డిఈ శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు జూపల్లి రమేష్, పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మా రాంబాబు, మిండా హరిబాబు, ఆకుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బహుముఖ నాయకత్వానికి.. ఆదర్శవంతుడు

(మొదటి పేజీ తరువాయి...)

ఈ అవార్డును ప్రదానం చేశారు. సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ తరఫున అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్, ఐఐఐఈ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు భాస్కర్ పురస్కారాన్ని స్వీకరించారు. షిల్లాంగ్ లో ప్రదానం చేసిన ఈ అవార్డును సోమవారం సింగరేణి భవన్ లో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఈడి సుభానీ, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ భాస్కర్ సంస్థ సీఎండీ బలరాం కు అందజేశారు. సింగరేణి సీఎండీగా ఎన్.బలరామ్ 2024-25 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి బహుముఖ విస్తరణ కోసం వినూత్న ప్రాజెక్టులు ప్రారంభించారని, కార్మికుల సంక్షేమం కోసం చేపట్టిన కోటి రూపాయల ఉచిత ప్రమాద బీమా సదుపాయం కల్పించడం, సింగరేణి చరిత్రలో తొలిసారిగా ఒడిశాలో నైనీ ప్రాజెక్టు ప్రారంభానికి చూపిన చొరవ, సంప్రదాయేతర ఇంధన వనరుల రంగంలోనూ సింగరేణిని ముందుకు తీసుకెళ్తుండటం తదితర అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని ఈ అవార్డును ప్రకటించినట్లు నిర్వాహకులు తెలిపారు. అదే విధంగా కంపెనీ విభాగంలోనూ మంచి టర్నోవర్ ను, లాభాలను సాధిస్తున్న సింగరేణి సంస్థకు కూడా కంపెనీల విభాగంలో పర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ అవార్డును అందించారు. 25 వ జాతీయ స్థాయి ముఖ్య కార్య నిర్వహణ అధికారుల సమావేశంలో మేఘాలయ



ప్రిన్సిపల్ సెక్రటరీ సంపత్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో కోలిండియా, ఎన్ ఎం డీసీ, మజ్గావ్ డాక్ యార్డు, భెల్, బీపీసీఎల్, ఎంసీఎల్, హెచ్ ఏఎల్ తదితర సంస్థల నుంచి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**ప్రతి ఉద్యోగి శ్రమకు లభించిన గుర్తింపు : సింగరేణి సిఎండి**

సంస్థకు పర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ అవార్డు లభించడం ప్రతి ఉద్యోగి శ్రమకు లభించిన గుర్తింపు అని సింగరేణి సిఎండి ఎన్. బలరాం పేర్కొన్నారు. ఈ అవార్డు ప్రతీ ఉద్యోగి శ్రమకు లభించిన గుర్తింపు అని ఆయన హర్షం వ్యక్తం చేశారు. సంస్థ ఉన్నతి కోసం, ఉత్పాదకత పెంచేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయడం ద్వారా మరింత గుర్తింపు లభిస్తుందన్నారు.

## అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందేలా చర్యలు

(మొదటి పేజీ తరువాయి...)

కోసం వచ్చినట్లు తెలిపారు. గిరిజన దర్బార్లో వచ్చిన దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసి అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి విడతల వారీగా ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ దేవిడ్రాజ్, డీడీ మణెమ్మ, ఈఈ చంద్రశేఖర్, ఆర్సీవో గురుకులం అరుణకుమారి, ఎస్ఓసీ రవీంద్రనాథ్, ఏవో సున్నం రాంబాబు, ఎస్వో భాస్కరన్, ఏపీవో పవర్ వేణుగోపాల్, డీటీఆర్వో ఎస్ఆర్ లక్ష్మినారాయణ, హెచ్ఎస్టీసీ ఉదయ్కుమార్, మిషన్ భగీరథ ఏఈఈ నారాయణరావు, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, హెచ్వి లింగానాయక్, ఐసీడీఎస్ సూపర్వైజర్ సౌమ్య, ఇతర విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మీ సేవలు మరువలేనివి

- విధి నిర్వహణలో ఎంతోమంది రోగుల ప్రాణాలు కాపాడుతున్నారు
- ఎంపీ రఘురామిరెడ్డి, ఎమ్మెల్యే జారే ఆది నారాయణ
- సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం





**అశ్వారావుపేట, మే 12, ప్రజాజ్యోతి:** వైద్యరంగంలో నర్సులు అందిస్తున్న సేవలను మరువలేనివని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్ర నర్సులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎంపి రఘురామిరెడ్డి , ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణ రంగంలో నర్సుల కృషి మరువలేనిదని సమాజానికి వారు అందించే విలువైన సేవను గుర్తించుకోవడానికి మే 12న అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా పాటిస్తున్నామన్నారు. నర్సులు రోగులకు స్వస్థత కలిగేలా వృత్తికి గౌరవాన్ని తీసుకువస్తున్నారని, నిస్వార్థంగా వారు అందించే సేవలు అసామాన్యమన్నారు. విధి నిర్వహణలో ఎంతో మంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరిచిపోరని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు జూపల్లి రమేష్, సూపర్డెంట్ రాధా రుక్మిణి డాక్టర్ విజయకుమార్, స్టాఫ్ నర్సులు ప్రమీలరాణి, సుజాత, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మగుడిలో వైభవంగా "చండీహోమం"



**పాల్వంచ (రూరల్ ), మే 12, ప్రజా జ్యోతి :** పౌర్ణమిని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం , జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు"చండీహోమం" దేవస్థాన ఆవరణలో గల యాగశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## వివాహానికి వెళ్లి వస్తుండగా ప్రమాదం

- బాధితులను ఎమ్మెల్యే పరామర్శించి ఆర్థిక సాయం అందజేత





**టేకులపల్లి,మే12,ప్రజాజ్యోతి :** మండలంలోని ప్రగల్లపాడు పంచాయతీ తూర్పుగూడెం గ్రామస్తులు ఆదివారం బంధువుల వివాహానికి వెళ్లి వస్తుండగా రేగళ్ల సమీపంలో ప్రమాదవషాత్తు వాహనం అదుపుతప్పి అందులో ప్రయాణిస్తున్న వారికి తీవ్రగాయలు అయ్యాయి అన్న విషయం తెలుసుకొని సోమవారం స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య బాధితుల గ్రామానికి వెళ్లి క్షత్తగాత్రులను పరామర్శించి వారికీ ఆర్థిక సహాయం అందజేశారు. తీవ్రంగా గాయ పడ్డటువంటి వారికీ మెరుగైన చికిత్స కొరకు కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ తో మాట్లాడి వారికి మెరుగైన చికిత్స అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోరం సురేందర్, నాయకులు మురళీ, పోశాలు, వీరభద్రం, రాందాస్, ముచ్చాసుధాకర్, నాని, భద్రు, హనుమంతు, భాస్కర్, రాజు, సర్వయ్య, సుధీప్ పాల్గొన్నారు.

## గురుకులంలో స్పాట్ కౌన్సిలింగ్

**భద్రాచలం, మే 12(ప్రజాజ్యోతి ) :** గురుకులం జూనియర్ కళాశాలల్లో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్పాట్ కౌన్సిలింగ్ ప్రవేశం నిర్వహించడం జరుగుతుందని ఐటీడీఏ పీవో రాహుల్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. 2025-26 విద్యాసంవత్సరానికి గాను ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరం సీట్ల భర్తీ కోసం స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని, బాల, బాలికలకు వేరుగా కౌన్సిలింగ్ ఉంటుందని, ఆసక్తి కలిగిన విద్యార్థులు, ఇటీవల పదవతరగతి పూర్తయిన విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో 15న ఉదయం 9 గంటలకు బాలికలకు, 16న బాలురకు స్పాట్ కౌన్సిలింగ్ భద్రాచలంలో ఉంటుందని, విద్యార్థులు సకాలంలో హాజరై స్పాట్ కౌన్సిలింగ్లో పాల్గొనాలని తెలిపారు. పూర్తి వివరాలకు 9490957271, 9490957270లను సంప్రదించాలని పీవో తెలిపారు.

## శివాలయంలో పౌర్ణమి సందర్భంగా చండీ హోమం





**అన్నపురెడ్డిపల్లి, మే 12, ప్రజా జ్యోతి :** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో సోమవారాన్ని పురస్కరించుకొని ఆలయంలో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అభిషేక కార్యక్రమాలు వైభవంగా నిర్వహించబడింది. పౌర్ణమిని పురస్కరించుకొని ఆలయంలో చండీ హోమం నిర్వహించబడింది. హోమ కార్యక్రమాలతో ఆలయ నూతన చైర్మన్ మల్లెల నరసింహారావు దంపతులు, వైస్ చైర్మన్ గుజ్జ పూర్ణచంద్రరావు, కమిటీ సభ్యులు బుచ్చమ్మ, కృష్ణయ్య, కృష్ణయ్య, వెంకటేశ్వర్లు , బోయినపల్లి వెంకటేశ్వరరావు, గ్రామస్తులు, సుదూరప్రాంత భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులైనారు. అనం తరం మహా ప్రసాదాన్ని అన్నపురెడ్డిపల్లి గ్రామస్తులు బత్తుల శివాజీ, పద్మ దంపతులు స్వామి వారికి అన్న ప్రసాద సేవలో కృపకు పాత్రులు అయి ఉన్నారు. ఆలయ మేనేజర్ పర్యవేక్షణలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ సిబ్బందితో అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పర్సా వెంకట, బోడ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం



**ఆళ్లపల్లి, మే12, ప్రజాజ్యోతి :** ఆళ్లపల్లి మండల పరిధిలోని ఉడుముల గుట్ట లో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణాన్ని అర్చకులు లక్ష్మణాచార్యులు , ఆలయ అర్చకులు చింతకాయల కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణ వీక్షించడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణం వీక్షించి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు పొందారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు అబ్బు నాగేశ్వరరావు, గ్రామస్తులు తెలగాని పురుషోత్తం, తెలగాని శ్రీనివాసరావు, సత్యనారాయణ, శ్రీను, సురేష్, గణేష్, మల్లేష్, ముత్తిలింగం, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు ముత్తంగి అలంకరణ



**భద్రాచలం కల్చరల్ , మే 12(ప్రజాజ్యోతి )** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో సోమవారం అంతరాలయంలో మూలవరులకు హైదరాబాద్కు చెందిన భక్తులు రూ.30లక్షలతో తయారుచేయించి సమర్పించిన ముత్యాలు పొదిగిన ప్రత్యేక గొడుగులను అర్చకులు స్వామివారికి ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. స్వామివారి బేడామండపంలో నిత్యకల్యాణాన్ని నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఘనంగా నర్సుల దినోత్సవం



**టేకులపల్లి,మే12,ప్రజాజ్యోతి:** అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఫ్లోరెన్స్ నైటింగేల్ జన్మదినాన్ని హెడ్ నర్సింగ్ ఆఫీసర్ జగదాంబ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అదితిగా వైద్యాధికారి డాక్టర్ కంచర్ల వెంకటేష్ పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యంత పవిత్రమైన వృత్తి ఏదైనా ఉంది అంటే అది నర్సింగ్ వృత్తి అని అత్యంత ఓపిక సహనం సేవా నిరతి కలిగి తమ అమూల్యమైన సేవలతో నిత్యం ఎంతోమంది రోగులకు ప్రాణం పోస్తూ వారు త్వరితగతన కోలుకోవడానికి అందించే సేవలు వెలకట్టలేనివి అని ఈ వృత్తి అందరికీ రాదని నిష్కల్మషంగా రోగులకు సేవలు అందించే నర్సులమ్మలందరికీ శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు .ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతిని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలోకమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, నర్సింగ్ ఆఫీసర్ జగదాంబ, సూపర్వైజర్లు గుజ్జా విజయ, పోరండ్ల శ్రీనివాస్, ధర్మపురి రవికుమార్, కిరణ్,కుమారి ,రాజు,గంటా శ్రీనివాస్, నాగలక్ష్మి కమల,రమా కుమారి , సుజాత,కళావతి, స్వప్న ,లక్ష్మీ బాయి,అరుణకుమారి , స్రవంతి, వెంకటరమణ,అనసూర్య మల్లు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## భూ నిర్వసితులకు న్యాయం చేయాలి



**టేకులపల్లి,మే12, ప్రజాజ్యోతి :** ఇల్లందు ఏరియా కోయగూడెం ఓసీ 2 ఫిట్ 2, 3 లో సాగు భూములు కోల్పోయిన గిరిజన నిర్వాసితులకు గౌరవ హైకోర్టు తీర్పు ప్రకారం భూమి నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని తెలంగాణ భూ నిర్వాసితుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంగళవారం కేవోసీ పర్యటన సందర్భంగా నిర్వాసితుల సమస్యను పరిష్కరించాలని పత్రికా ముఖంగా కోరారు. 2007 సంవత్సరం లో కోయగూడెం ఓసీ –2 ఫిట్ –3 కోసం గిరిజనుల సాగు లో ఉన్న పోడు భూములను ఎటువంటి నష్టపరిహారం, పునరావాసం చెల్లించకుండా తీసుకున్నారని తెలిపారు, కానీ అప్పటికే అటవీ హక్కుల చట్టం 2006అమలులోకి రావటం వల్ల గిరిజనుల సాగులో ఉన్న పోడు భూములు సర్వే నిర్వహించారు, వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కొంతమందికి హక్కు పత్రాలు కూడా ఇచ్చారు,2008సంలో గిరిజన నిర్వాసితులు హైకోర్టును ఆశ్రయించగా 2011 సంవత్సరం నవంబర్ 27న అటవీ హక్కుల చట్టం ప్రకారం కోయగూడెం ఓసీ లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు భూమి పై హక్కులను గుర్తించి న్యాయం చేయాలని ఆదేశించింది, కానీ అధికారులు జీవో నెంబర్ 68ప్రకారం భూమి కోల్పోయిన నిర్వాసితులకు (ఆర్&ఆర్) కల్పిస్తామని తెలిపారు,కానీ రిహాబిలిటేషన్ క్రింద కొంత పునరావాసం కల్పించారు, రీ సెటిల్మెంట్ క్రింద భూమికి బదులు భూమి ఇస్తామని చెప్పి ఇవ్వకుండా ఆపివేశారని అన్నారు. దీంతో భూమి నష్టపరిహారం కోసం 2016 సంవత్సరంలో మళ్ళీ హైకోర్టు లో కేసు వేశారు. 2024సంవత్సరం నవంబర్ నెలలో గౌరవ హైకోర్టు నిర్వాసితులకు నాలుగు వారాల్లో న్యాయం చేయాలని తీర్పు ఇచ్చిందని తెలిపారు.కానీ ఆరు నెలలు గడుస్తున్నా హైకోర్టు తీర్పు అమలు చేయకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన విమర్శించారు.ఈ నేపథ్యంలో ఉపముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా నిర్వాసితుల సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు.

# తండ్రి జ్ఞాపకార్థంగా విద్యార్థులకు సహాయం





**ఆళ్ళపల్లి .మే12.ప్రజాజ్యోతి** సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా మరియు వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో వారి తండ్రి ఎస్ కే సాహెబ్ హుస్సేన్ గారి జ్ఞాపకార్థంగా పదవ తరగతిలో ఆళ్ళపల్లి మండల ఫస్ట్ ర్యాంకు సాధించిన కందిమల్ల రాజేష్ కూతురు హర్షిత కు 10000, ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో జిల్లా ర్యాంకు సాధించిన నరెడ్ల రాంబాబు కుమారుడు విశ్వంత్ కు 5000 సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వీరి ఇరువురికి పట్టు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆళ్ళపల్లి మండలంలో పదవ తరగతిలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థికి మా తండ్రిగారు ఎస్.కె సాహెబ్ హుస్సేన్ జ్ఞాపకార్థంగా గత సంవత్సరం నుండి ప్రతి ఏటా విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేస్తున్నామని వారు తెలిపారు. విద్యార్లు చదువుల చదువుల పట్ల ఆసక్తి చూపించి మంచి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు ముస్తాక్, ముక్తియర్ పాషా, జాహేద్,వ్యాపారస్తులు గౌరిశెట్టి శ్రీనివాసరావు అబ్బు నాగేశ్వరరావు బూరుగడ్డ రాములు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య సిపిఐ గుండాల మండల కార్యదర్శి వాగబోయిన రమేష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి షాహిద్ సిపిఐ మండల సహాయ కార్యదర్శిలు కొమరం హనుమంతరావు నరెడ్ల రాంబాబు వజ్జ పగడయ్య మాజీ జెడ్పిటిసి గొగ్గల లక్ష్మి మాజీ కోఆప్షన్ సభ్యులు రహీం, వార్డు సభ్యులు రేసు సురేందర్ ఏ ఐ టి యు సి మండల అధ్యక్షులు సహదేవ్ మండల నాయకులు దీకొండ మల్లేష్, సతీష్, రాజేష్,యూనిస్, లాజర్, కసనబోయిన నరేష్ మద్దెల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాజీవ్ యువవికాసం దరఖాస్తు దారులకు ముఖాముఖి



**ఇల్లెందు, మే 12, ప్రజాజ్యోతి :** రాజీవ్ యువ వికాసం ద్వారా ఎస్ బిఐ బ్యాంకు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న 673 మందికి నేడు ఇంటర్వ్యూ నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ తెలిపారు. సోమవారం స్థానిక విలేకరులతో కమీషనర్ మాట్లాడుతూ నేడు మామిడి చెట్ల బడి వద్ద గల మెప్మా కార్యాలయంలో బ్యాంకర్లు, అధికారుల సమక్షంలో లబ్ధిదారుల ఎంపిక నిర్వహించనున్నట్లు తెలిపారు. బీసీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈ ఇంటర్వ్యూలకు ఉదయం 11 గంటల వరకు హాజరు కావాలని కోరారు.

## ఎల్ఈడి లైట్ల ఏర్పాట్ల పరిశీలన





**ఇల్లందు, మే 12, ప్రజాజ్యోతి:** మండలంలోని ఇందిరానగర్ పంచాయతీలో ఎస్టి ఎస్డిఎఫ్ నిధులతో ఎమ్మెల్యే కోరం కనకయ్య మంజూరు చేసిన ఎల్ఈడి సెంట్రల్ లైటింగ్ తో పాటు అదనంగా 18 నూతన ఎల్ఈడి బల్బుల ఏర్పాట్లను సోమవారం మాజీ వైస్ యంపిపి మండల రాము పరిశీలించారు. ఈ సందర్భంగా మండల రాము మాట్లాడుతూ ఇందిరానగర్ గ్రామ పంచాయతీలోని ప్రధాన కూడళ్లు, వీధులలో ఎల్ఈడి లైట్లను అమర్చడం జరిగిందన్నారు. రాత్రి సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎల్ఈడి బల్బులను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. ఇందిరానగర్ పంచాయతీ అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాయం లలిత, ఉప సర్పంచ్ ఎల్లయ్య, మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్, నాయకులు డి. శివకుమార్, ముద్దంగుల రాంబాబు, శ్రీను, ఉండమ్ జై, శంకు తదితరులు పాల్గొన్నారు.

## టి ఎం ఆర్ పి ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా రామిళ్ళ మధు మాదిగ



**కొత్తగూడెం, మే 12, ప్రజాజ్యోతి :**టి ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా రమేష్ మాదిగ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా రామిల్ల మధు మాదిగను ఎన్నుకోవడం జరిగింది. టి.ఎం.ఆర్. పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు రాజు మాదిగ ఆదేశాల మేరకు ఎన్నుకోవడం జరిగిందనీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ మాదిగ యువసేన రాష్ట్ర ఉపాధ్యక్షులు మాతంగి సంతోష్, టిఎంఆర్పి ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు శ్రీకాంత్, చుంచుపల్లి మండల అధ్యక్షుడు ఎస్ . శ్రీనివాస్, టిఎంఆర్పిఎస్ పట్టణ మండల నాయకులు బోయిని మహేందర్, డిఎంఆర్ చంద్రుగొండ మండల అధ్యక్షులు పెబ్బేందుల నరసరావు మాదిగ, ప్రసాద్, అనిల్, సాగర్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## అవార్డు మరింత బాధ్యతను పెంచింది

- దళితుల అభ్యున్నతి కోసం కృషి చేస్తా
- దళిత రత్న అవార్డు గ్రహీత మల్లారపు శ్రీకాంత్



**కొత్తగూడెం, మే 12, ప్రజాజ్యోతి :** దళితుల హక్కుల సాధన కోసం వారి అభ్యున్నతి కోసం తనపై మరింత బాధ్యతను పెంచిందని దళిత రత్న అవార్డు గ్రహీత మల్లారపు శ్రీకాంత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని హైదరాబాదు లో జరిగిన ఓ కార్యక్రమంలో కొత్తగూడానికి చెందిన మల్లారపు శ్రీకాంత్ కు దళిత రత్న అవార్డు దక్కింది. అంబేద్కర్ జయంతి ఉత్సవాల చైర్మన్ ఇటుక రాజు చేతుల మీదుగా అవార్డు తీసుకున్న శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో దళితుల హక్కుల సాధన కోసం అహర్నిశలు శ్రమిస్తానని, దళితులను సంఘటితం చేసి అలుపెరుగని పోరాటాలు చేస్తామని హామీ ఇచ్చారు. తాను అవార్డు పొందడం పట్ల దళిత సంఘం నాయకులు గుండా రమేష్, మాతంగి సంతోష్, రామిళ్ళ మధు తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.